గిరిజన పక్షపాతి సీఎం జగన్



చినఖేర్జలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

- ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

కొమరాడ: గతంలో ఎన్నడూ లేనంతగా గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చి, వాటికి రైతు భరోసా కల్పించింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చినఖేర్జిల, నయా, గుమడ, గంగారేగువలస, కోటిపాం, దుగ్గి తదితర గ్రామాల్లో శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థికి ప్రజలు, మహిళలు పూలమాలలు వేసి సాదరంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ అమలుకు సాధ్యమైన హామీలు ఇచ్చి 99 శాతం హామీలు అమల చేసిన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు. గత ఐదేళ్ల జగనన్న ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణ మాఫీ అని దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన బాబుకు మళ్లీ ఎలక్షన్ వచ్చినంత వరకు ప్రజలు గుర్తుకు రాలేదన్నారు. చంద్రబాబు నమ్మించి ప్రజలను మోసం చేయడంలో దిట్టన్నారు. మీ ఇంటికి మంచి జరిగితేనే ఓటు వేయండని జగనన్న ప్రజలకు సూచిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా మీరంతా ఫ్యాన్ గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఒక ఓటు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనూజారాణికి ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. ప్రచారంలో మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్దననాయుడు, జిల్లా సచివాలయాల కన్వీనర్ వీటీ జనార్దన్ థాట్రాజ్, ఎంపీపీ శెట్టి శ్యామల, జెడ్పీటీసీ ద్వారపురెడ్డి లక్ష్మీ, వైఎస్ ఎంపీపీ నంగిరెడ్డి శరత్‌బాబు, ,శెట్టి మధుసూధనరావు, కొమరాడ, శివిని పీఏసీఎస్ అధ్యక్షుడు మరడాన సూరపునాయుడు, పప్పల గోపాలకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ యేగిరెడ్డి సింహచలం, సర్పంచ్‌లు కోడి తిరుపతి రావు, సుంకరి సుగణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

సీతంపేట: గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ట్రైబుల్ అఫైర్స్ (స్కాలర్‌షిప్ సెక్షన్)నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ట్రైబుల్ వెల్ఫేర్ డీడీ అన్నదొర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 – 25 విద్యా సంవత్సరానికి విదేశాలలో పీహెచ్‌డీ, పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాంకుగాను ఎస్టీ అభ్యర్థుల 20 మందిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో హెచ్‌టీటీపీ ఓవర్సీస్.ట్రైబుల్.గవ్.ఇన్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారిని సంప్రదించాలని సూచించారు.

నేడు ఎమ్మెల్యే కళావతి ప్రచారం

భామిని: మండలంలోని చిన్నదిమిలి, కొరమ, పెద్దదిమిలి, పోలీస్ కోట పంచాయతీల పరిధిలో పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎంపీపీ తోట శాంతికుమారి, పార్టీ మండల అధ్యక్షుడు తోట సింహచలం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రచారంలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

ఊపందుకున్న రబీ వరి కోతలు



వెంకటరాజపురంలో కోత మిషన్లతో రబీ వరి కోతలు

జియ్యమ్మవలస: మండలంలోని వెంకటరాజపురం, గవరమ్మపేట, సుభద్రమ్మవలస గ్రామాలలో రబీ వరి ఉభాలు ఊపందుకున్నాయి. శనివారం ఒక్క రోజే మూడు కోత మిషన్లతో వరికోతలు కోశారు. దిగుబడులు కూడా బాగా రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రబీ పంట ఎకరాకు 32 బస్తాల దిగుబడి వచ్చిందని రైతులు చెప్పారు.

ఆన్ జాబ్ ట్రైనింగ్‌కు ఆర్‌ఐటీఐ విద్యార్థులు



నెల్లూరులో ఆన్ జాబ్ ట్రైనింగ్‌లో ఉన్న భద్రగిరి ప్రభుత్వ ఆర్‌ఐటీఐ విద్యార్థులు

గుమ్మలక్ష్మీపురం: మండల కేంద్రంలోని భద్రగిరి ప్రభుత్వ ఆర్‌ఐటీఐకు చెందిన సీనియర్ విద్యార్థులను ఆన్ జాబ్ ట్రైనింగ్ నిమిత్తం నెల్లూరులోని ప్రభుత్వ ఆర్‌ఐటీఐకు పంపించినట్టు ప్రిన్సిపాల్ సీహెచ్ సునీల్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. వెల్డర్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మోటర్ మెకానిక్ ట్రేడులకు చెందిన విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఓజేటీ నిమిత్తం పంపించడం జరిగిందని, వారికి 3 నెలల పాటు ఆయా చోట్ల శిక్షణ అందించిన అనంతరం వారికి ఉద్యోగావకాశాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు.

వాటర్ ప్యూరిఫైర్ వితరణ



వాటర్ ప్యూరిఫైర్ వద్ద నీరు తాగేందుకు క్యూలైన్‌లో ఉన్న విద్యార్థులు

బాడంగి: స్థానిక శాఖా గ్రంథాలయానికి దాతలు రూ.10 వేల విలువైన వాటర్ ప్యూరిఫైర్‌ను శనివారం వితరణ చేసినట్లు లైబ్రేరియన్ ఆర్.దుర్గాప్రసాద్ తెలిపారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల దాహార్తిని తీర్చేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పింద్రంగివలస ప్రధానోపాధ్యాయుడు రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించాలని పూజలు

రేగిడి: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత అని, ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకోవాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ తెలిపారు. మండలంలోని దేవుదళ గ్రామంలో శ్రీకాశీవిశ్వేశ్వరాలయ 14వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీనే మళ్లీ గెలిపించాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ మంచి మనసు కలిగి, ప్రశాంత జీవనం సాగించాలన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కె.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, జి.రమణ, కె.గవరయ్య, పి.దవళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

కొమరాడ: త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు వాహనాలు ముమ్మరంగా తనిఖీ చేస్తున్నట్టు ఎస్ఐ కె.నీలకంఠం తెలిపారు. శనివారం రాష్ట్ర రహదారిపై కొమరాడ బస్టాండ్ ఆవరణలో వాహనాలను పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వాహనాల్లో అనుమతులు లేకుండా నగదు తరలించరాదని, నిషేధిత సరుకులు తరలించడం నేరమన్నారు. వాహనాలు తనిఖీ చేసే అధికారులకు వాహన చోదకులు సహకరించాలని కోరారు. తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.



కొమరాడ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ, పోలీసు సిబ్బంది

ఎన్నికల నియమాలు పాటించాలి

కొమరాడ: ప్రతీ ఒక్కరు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని స్థానిక ఎస్ఐ కె.నీలకంఠం అన్నారు. మండల కేంద్రంలోని పరుశురాంపురం గ్రామంలోని పలు వీధుల్లో శనివారం ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రలోభాలకు లొంగి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయవద్దన్నారు. యువత తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకొని మంచి నాయకుడిని ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు. స్థానిక పోలీసు సిబ్బందితో పాటు కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.



పరుశురాంపురం గ్రామంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

కూటమి అభ్యర్థులను ఓడించండి

భామిని: రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఓడించాలని, సీపీఎం ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సిని గెలిపించాలని సీపీఎం నేతలు కోరారు. మండలంలోని కొరమ, కొరమ, కీసర, కోసలి గ్రామాల్లో సీపీఎం ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సికి మద్దతుగా సీపీఎం పార్టీ నాయకులు శనివారం ప్రచారం చేశారు.

కేంద్రంలోని బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలని, ఇండియా కూటమికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కేంద్ర పథకాలు పటిష్టంగా అమలు కావాలంటే వామపక్షాలను బలపర్చాలని కోరారు. పార్టీ నాయకులు సిర్ల ప్రసాద్, గొర్లె జగన్నాయకులు, కె.మిన్నారావు, కె.భాస్కరరావు పాల్గొన్నారు.

పింఛన్లను కచ్చితంగా అందించాలి

పాలకొండ రూరల్: బ్యాంకులకు వెళ్లలేని స్థితిలో 66 మంది పింఛనుదారులు ఉన్నట్లు గుర్తించామని వారికి కచ్చితంగా ఇంటి వద్దకు వెళ్లి పింఛను అందించాలని ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ అన్నారు. మండలంలోని భాసూరు సచివాలయాన్ని ఆయన శనివారం సందర్శించారు. పింఛనర్లతో మాట్లాడారు. ఈ క్రమంలో సచివాలయంలో కొనసాగుతున్న అభిలాష కార్యక్రమం ద్వారా అక్కడి యువతకు అందుబాట్లో ఉన్న పుస్తక నిల్వలపై ఆరా తీశారు. అన్ని రకాల పోటీ పరీక్షలకు అవసరమయ్యే, గ్రూప్–2 మెయిన్స్‌కు అర్హత సాధించే సిలబస్ అందుబాట్లో ఉందన్నారు. వీటిని సచివాలయాల ద్వారా యువత వినియోగించుకోవాలన్నారు. లాయన వెంట ఈఓపీఆర్‌డీ కె.సూర్యనారాయణ తదితరులున్నారు.



పింఛను లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ రామకృష్ణ

బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లు పరిశీలన

- నేటి నుంచి మూడు రోజుల పాటు ఓటింగ్

పాలకొండ: బ్యాలెట్ ఓటింగ్ కోసం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ శనివారం సాయంత్రం పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి అందించిన బ్యాలెట్ ఓట్లు ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ఓటింగ్ కోసం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బ్యాలెట్ ఓటు కోసం దరఖాస్తులు చేసుకున్నవారు ఈ మూడు రోజుల్లో పాఠశాలలో ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ఉద్యోగులు ఇక్కడ బ్యాలెట్ పొంది ఓటు వినియోగించుకోవాలని తెలిపారు. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.



బ్యాలెట్ ఓటింగ్ కోసం ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్ఓ

నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

గరుగుబిల్లి: మండలంలోని కొత్తూరు, శివ్వాం, గొట్టివలస, గొల్లవానివలస, టీఆర్ఎస్ వలస, ఉల్లిభద్ర గ్రామాల్లో ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజులు ఆదివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఆ పార్టీ మండల కన్వీనర్ ఉరిటి రామారావు, జెడ్పీ వైస్‌చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు శనివారం తెలిపారు. ప్రచారంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని కోరారు.

ఎన్నికలకు సహకరించాలి



టీడీ పారాపురంలో ప్రజలకు ఎన్నికల నిబంధనలు వివరిస్తున్న

పాలకొండ రూరల్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిపేందుకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ ఎస్.ప్రశాంత్‌కుమార్ అన్నారు. పాలకొండ మండలం టీడీ పారాపురం గ్రామాన్ని తన సిబ్బంది, సాయుధ బలగాలతో కలసి ఆయన శనివారం సందర్శించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు హితవు పలికారు. ఎన్నికల నిబంధనలు కఠినంగా ఉంటాయన్నారు. ముఖ్యంగా రాజకీయ తగాదాల్లో యువత చిక్కుకోవద్దన్నారు. ఎన్నికల వాతావరణానికి విఘాతం కల్పించే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, హద్దు మీరితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న ఎంపీడీవో సాల్మన్‌రాజ్

వంగర: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎంపీడీవో ఎస్.సాల్మన్ రాజ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వేసవికి ఎండలు తీవ్రతరమవుతున్నాయంటే కారణం.. ఏటా భూమిపై ఉండే అడవుల శాతం తగ్గుతోందని, అలాగే రోజురోజుకూ కాలుష్యం పెరుగుతోందని అర్థమన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా ఓ మొక్క నాటి అది పెరిగి పెద్దయ్యేంత వరకు కాపాడుకోవాలన్నారు. ఇలా అందరం చేస్తే రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు తగ్గుతాయని, ప్రతిచోటా ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందన్నారు.

కుట్రలు చేస్తున్న కూటమి పార్టీలకు బుద్ధి చెప్పండి



భాసూరు గ్రామంలో వృద్ధురాలికి ఈవీఎంలో తన ఫ్యాన్ గుర్తు చూపిస్తున్న ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

- విలువలు, విశ్వసనీయత కలిగిన వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టండి
- ప్రచారంలో ఎమ్మెల్యే కళావతి

పాలకొండ రూరల్: అధికారమే లక్ష్యంగా జట్టు కట్టిన కూటమి పార్టీలు ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నాయని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ధ్వజమెత్తారు. పాలకొండ మండలం భాసూరు, చంద్రయవలస, ఎల్.ఎల్.పురం, చిన్న, పెద్దకోటిపల్లి, గుడివాడ, లుంబూరు గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఈ క్రమంలో ఈవీఎంలో ఫ్యాన్ గుర్తును ఓటర్లకు చూపిస్తూ ఓటును అభ్యర్థించారు. తమ పాలనలో మీ కుటుంబాలకు మంచి జరిగితేనే ఓటును వేయాలని చెప్పే దమ్మున్న నాయకుడు జగన్ అన్నారు. జగనన్నకు ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక పొత్తుల, జిత్తుల పార్టీలు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయన్నారు. ఆ పార్టీలకు ప్రజల కష్టాలు పట్టవన్నారు. అందుకే వలంటీరు వ్యవస్థపై తీవ్ర ఆరోపణలు చేసారని, వారి సేవలను అడ్డుకున్నారన్నారని మండిపడ్డారు. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారంటూ వారి తీరును తూర్పారా పట్టారు. చంద్రబాబు, జనసేన అక్కసు కారణంగా గత రెండు నెలలుగా అవ్వాతాతలు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తు చేసారు. ఇటీవల పాలకొండలో పర్యటించిన పొత్తు పార్టీల నాయకులు చేసిన పస లేని ప్రసంగాలతో ప్రజల్లో మరింత నమ్మకాన్ని వారు కోల్పోయారన్నారు. చంద్రబాబు డైరెక్షన్‌లో నటించే నాయకులను, కుట్రలు చేస్తున్న కూటమి పార్టీలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీతోనే మళ్లీ సంక్షేమం, అభివృద్ధి ముడిపడి ఉందన్నారు. విలువలు, విశ్వసనీయత కలిగిన వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలని కోరారు. ప్రచారంలో భాగంగా తొలిత భాసూరులో ఎమ్మెల్యే కళావతిని అక్కడి ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారు. గ్రామ గ్రామాన అపూర్వ స్వాగతం పలికారు. జగన్ నినాదంతో పల్లెలు హోరెత్తాయి. ఎంపీపీ బొమ్మాళి భాను, వైస్ ఎంపీపీలు కనపాక సూర్యప్రకాష్, వాకముడి అనీల్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు శిర్లాపు మల్లేశ్వరమ్మ, ద్వారపూడి సత్యవతి, సింగంవలస మంగమణి, తిర్లంగి ఉపేంద్రకుమార్, ఎంపీటీసీలు మజ్జి నవీన్‌కుమార్, గురునాయుడు, ద్వారపూడి చిన్నఅప్పలనాయుడు, ఎస్.విజయ్‌కుమార్‌తో పాటు మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రణస్థలం రాంబాబు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లి శివప్రసాద్, కోట అజేయ్‌కుమార్, లోలుగు విశ్వేశ్వరరావు, బూరాడ తేజ, గవర ప్రవీణ్‌కుమార్, పడాల రామచంద్రరావు, రౌతు వాసునాయుడు, అప్పారావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

కురుపాం: ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పీఓ, ఏపీఓ, ఓపీఓలు ఇతర ఎన్నికల సిబ్బంది విధిగా తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.వి.రమణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కురుపాం ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐదు ఫెసిలిటీస్ సెంటర్లలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్యలో తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

సంక్షేమ ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వాలి

- ఎన్నికల ప్రచారంలో మన్యం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు



కురుపాం మండల కేంద్రంలోని ప్రచారం నిర్వహిస్తున్న పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు

కురుపాం: బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచిన జగనన్న సంక్షేమ ప్రభుత్వానికి మరో అవకాశమివ్వాలని పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డు సీర వీధి, పోలీస్‌స్టేషన్ వీధి తదితర జంక్షన్‌లలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి వెళ్లి ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలపై వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందించారన్నారు. మీ కుటుంబాలకు ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో మేలు జరిగితేనే మరో అవకాశమివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ గార్ల సుజాత, ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ సుజాత, వైస్ ఎంపీపీ బిడ్డిక అన్నాజీరావు, ఎంపీటీసీలు వెలమల బంగారు నాయుడు, టి.వి.ఎస్.స్వామియాజులు, గౌడు సంతోషిరాణి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిషార్, వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు శెట్టి నాగేశ్వరరావు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు డా.అందవరపు కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, ఆకుల శ్రీధర్, షేక్ నూర్జెల్ల, డి.రాము, రాయిపిల్లి శ్రీను, వెల్లంకి సత్యనారాయణ పాల్గొన్నారు.

పర్యాటకంపై ప్రత్యేక దృష్టి

టీడీపీ హయాంలో మూలపడ్డ పర్యాటక రంగం వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి బాటన అడుగులు వేసింది. మన్యం జిల్లాలో జగతిపల్లి వ్యూ పాయింట్‌ను ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. గతంలో టీడీపీ హయాంలో దాదాపు రూ.కోటి వ్యయంతో దీని పనులు ప్రారంభించారు. మధ్యలోనే పనులు నిలిచిపోయాయి. ఈ పనులు పునాదులకే పరిమితమయ్యాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి చొరవతో వ్యూ పాయింట్‌ను పూర్తి చేశారు. దీంతో పర్యాటకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– సీతంపేట



టీడీపీ హయాంలో పునాదులకే పరిమితమైన జగతపల్లి వ్యూ పాయింట్(నాడు)



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన జగతపల్లి వ్యూ పాయింట్(నేడు)

వైఎస్సార్‌సీపీకి మద్దతుగా విస్తృత ప్రచారం



వీరఘట్టంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ఆ పార్టీ మద్దతుదారులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శనివారం పలుచోట్ల తమ పార్టీ అభ్యర్థులైన విశ్వాసరాయి కళావతి, తనూజారాణిని గెలిపించాలని పార్టీ శ్రేణులు ప్రచారం చేశాయి. జగనన్న పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలు చూసి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని వారు కోరారు. – సాక్షి నెట్‌వర్క్



పాలకొండ: ఇందిరానగర్ కాలనీలో వైఎస్సార్ నాయకుల ప్రచారం



భామిని: నల్లరాయిగూడలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు



సీతంపేట: కాంగూడలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు